క్లుప్తంగా

13 నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు



శావల్యాపురం: మతుకుమల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి 15వ తేదీ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, చైర్మన్ మక్కెన రామకృష్ణ, సుబ్బాయమ్మ దంపతులు ఆదివారం తెలిపారు. ఆలయ పూజారి కొడవటికంటి మోహనరంగాచార్యులు, వేద పండితుడు దిట్టకవి గోపాలచార్యులు సారథ్యంలో బ్రహ్మోత్సవాలు తొలిరోజు స్వామికి వివిధ పూజా కార్యక్రమాలు, 14న శాంతి కల్యాణం మహోత్సవం, 15న పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్నసంతర్పణ, గ్రామోత్సవంతో వార్షికోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఆలయ అధ్యక్షులు బొల్లా శ్రీనివాసరావు, స్వరూపరాణి, ఉత్సవ నిర్వహణ, ఆలయ అభివృద్ధి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చేయూత



చిలకలూరిపేట: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని లక్కీ రోడ్‌లైన్స్ అధినేత మొహమ్మద్ యూసుఫ్ ఆలీ తన నివాసంలో 500 మంది నిరుపేద ముస్లిం మహిళలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొన్నారు. సుమారు రూ. 5లక్షలతో జకాత్ కార్యక్రమం నిర్వహించటం ఆదర్శనీయమని కొనియాడారు. యూసుఫ్ ఆలీ సతీమణి కరిమా, కుమారుడు డాక్టర్ మొహమ్మద్ బాసిత్, షేక్ నజీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలు

నాదెండ్ల: గణపవరం తులసీవనం వృద్ధాశ్రమంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరు యశస్వి హాస్పిటల్స్, నేతాజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్‌లో వంద మందికి పైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్ యశస్వి రమణ, నేతాజీ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పెంట్యాల హనుమంతరావు, ఉపాధ్యక్షుడు బాచిన వేణు, కోశాధికారి పెడవల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు కాట్రు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

భర్త కర్కశం..

ఈపూరు: కుటుంబ కలహాల కారణంగా భార్యపై భర్త మరుగుతున్న నూనె పోసిన ఘటన కూచినపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ వెంకట్రావు వివరాల మేరకు.. తిరునాళ్ల నిమిత్తం తమ బంధువుల ఇంటికి వచ్చిన భోగవరపు నాగరాజు.. ఇంట్లో పిండి వంటలు చేస్తున్న తన భార్య కోటేశ్వరమ్మతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో కాగుతున్న నూనె తీసి కోటేశ్వరమ్మపై పోశాడు. ఆమె తీవ్రంగా గాయపడడంతో.. ఈపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వేంకటేశ్వరుని కల్యాణం



నరసరావుపేట రూరల్: ములకలూరు శ్రీ విజయలక్ష్మి టౌన్‌షిప్స్ మెగా వెంచర్‌లో ఆదివారం వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. 200మంది దంపతులు సామూహిక కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సినీ నటుడు రఘుబాబు కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వసతులతో శ్రీ విజయలక్ష్మి టౌన్‌షిప్స్ వెంచర్ రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులు గుండా సాంబశివరావు, పాలడుగు పుల్లారావు, కందిమళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా రామస్వామి ఆలయ వార్షికోత్సవం

వినుకొండ టౌన్: పట్టణంలోని నిమ్మల బావి బజారులో ఉన్న శ్రీ పట్టాభి రామస్వామి ఆలయ 13వ వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి 16 రోజులు అయిన సందర్భంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. అన్నదానం చేశారు. ఆలయ అధ్యక్షుడు పూజారి బాల, ఉపాధ్యక్షుడు బేతంచర్ల పెద్ద నరసింహారావు, సెక్రటరి జి. వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి కొల్లి వెంకట కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు బీవీ నరసింహారావు, పూజారి శ్రీనివాసరావు, ఇమ్మడి నారాయణ, పి.నరసింహారావు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం..జగనన్నే మా భవిష్యత్తు

- జన్మభూమి కమిటీలకన్నా వలంటీర్ వ్యవస్థే మిన్న
- 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- ప్రజా మద్దతుకు ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం
- సానుకూలంగా స్పందిస్తూ.. మద్దతు తెలుపుతున్న ప్రజలు



'మా నమ్మకం నువ్వే జగన్' కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో పేదల ప్రభుత్వం నడుస్తోందని, గత ప్రభుత్వంలోని జన్మభూమి కమిటీల కన్నా వలంటీర్ల వ్యవస్థను ప్రజలు మెచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 'జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగనన్న' ప్రజా మద్దతు ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 20 వార్డు రామిరెడ్డిపేటలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి ఐదు ప్రశ్నలను ఇచ్చి.. సమాధానాలను తెలుసుకున్నారు. ఇంటి పెద్ద అనుమతితో గృహానికి స్టిక్కరు అంటించారు. వారి ఫోన్ ద్వారా మిస్డ్ కాల్ ఇచ్చి.. కర పత్రాలను పంపిణీ చేశారు. మరలా సీఎం వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కంచాల రోశమ్మ, కోటేశ్వరరావు, వడ్డెర సంక్షేమ సంఘ పట్టణ అధ్యక్షుడు చల్లా హనుమంతరావు, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి కాకుమాను సదా శివరెడ్డి, వడ్డెర సంక్షేమ సంఘ జిల్లా కమిటీ సభ్యుడు వేముల శివ, హాలీవుడ్ రఘు, బీసీ వెంకట్, షేక్ సర్దార్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా వెల్లివిరిసిన సంక్షేమం

బొల్లాపల్లి: చక్రాయపాలెం, రావులాపురం, మేళ్లవాగు, అయ్యన్నపాలెం సచివాలయాల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. చక్రాయపాలెంలో జెడ్పీటీసీ రామావత్ భీమీబాయి ఇంటింటికీ తిరిగి సంక్షేమ కర పత్రాలు అందజేశారు. నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో 98 శాతం హామీలు అమలు చేసినట్లు తెలిపారు. 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను మద్దతిచ్చిన వారి ఇళ్లకు అంటించారు.

నూజెండ్లలో..

వినుకొండ(నూజెండ్ల): జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమంలో భాగంగా తలార్లపల్లి, అప్పాపురం సచివాలయం పరిధిలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో ప్రచార కిట్లను ఆవిష్కరించారు. పమిడిపాడు గ్రామంలో ఏఎంసీ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

ప్రజల నుంచి విశేష స్పందన

శావల్యాపురం: ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని ఆదివారం వేల్పూరు, కొత్తలూరు, పోట్లూరు, శానంపూడి తదితర గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు పోపూరి జ్యోతి, చింతా పేరయ్య, మొనపాటి శ్రీనివాసరావు, తిరివిధి శివకుమారి, వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, నంబూరి ప్రభావతి, వైఎస్సార్ సీపీ మండల కో–ఆర్డినేటర్లు, నాయకులు బోడెపూడి శ్రీనివాసరావు, అబ్బూరి రామారావు, అయ్యన్న, పోట్ల హనుమంతరావు, వల్లూరి శ్రీనివాసరావు, పోపూరి చిన్నా, చెన్నంశెట్టి సుబ్బారావు, మూరబోయిన అయోధ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ మేలు..ప్రజల్లోకి

యడ్లపాడు: తిమ్మాపురం, లింగారావుపాలెం గ్రామాల్లో ఆదివారం మండల జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు పర్యవేక్షణలో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను వివరించారు. నాయకులు రావూరి చిన్న, పావులూరి వాసు, సచివాలయ కన్వీనర్ ముద్దన పుల్లయ్య, ముప్పాళ్ల జయరావు, దండా సాంబశివరావు, నాగళ్ల మృత్యుంజయ, రావూరి రామారావు, అలవాల వీరారెడ్డి పాల్గొన్నారు.

విప్పర్లపల్లిలో..

రొంపిచర్ల: విప్పర్లపల్లి గ్రామంలో మండల సచివాలయాల కన్వీనర్ గాదె రామిరెడ్డి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ షేక్ హిమాంబి రఫి, సచివాలయాల కన్వీనర్‌లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న గాదె రామిరెడ్డి



పమిడిపాడులో ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ ప్రచారం

రెండు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు'

నాదెండ్ల: తూబాడు, అప్పాపురం గ్రామాల్లో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తూబాడులో ఎంపీపీ తలతోటి రాణి, మండలాధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ టీజే రత్తయ్య పాల్గొన్నారు. అప్పాపురంలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ వలంటీర్లు, గృహసారథుల మండల కన్వీనర్ పఠాన్ సుభాని, ఎక్స్‌అఫీషియో మెంబర్ మూసా, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

ఘనంగా మాతృశ్రీ రాజేశ్వరి నృత్య కళాశాల రజతోత్సవం



నరసరావుపేట: మాతృశ్రీ రాజేశ్వరీ నృత్య కళాశాల రజతోత్సవ వేడుకలు శనివారం రాత్రి టౌన్ హాలులో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కళాశాలలో నృత్య శిక్షణ పొందిన బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలను తిలకించారు. నృత్య శిక్షణ పొందిన వారికి సంస్థ తరపున అందజేసిన షీల్డులను బహూకరించారు. కార్యక్రమంలో శ్రీ నరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, కళాశాల ప్రతినిధులు జి.శ్రీనివాసరావు, త్రిపురసుందరి, రిటైర్డు తెలుగు ఉపాధ్యాయులు కాసు జోగిరెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం

నరసరావుపేట రూరల్: యల్లమందలో శ్రీ సుబ్బారాయ అండ్ నారాయణ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. కళాశాల సంస్కృత అధ్యాపకుడు ఏవీఎస్ఎస్ఎస్ అయ్యంగార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమకాలిన సాంఘిక ఉద్యమాలు అనే అంశంపై చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.సరళాదేవి, వలంటీర్లు పాల్గొన్నారు.

రామిరెడ్డిపాలెంలో 'పల్లెనిద్ర'

రొంపిచర్ల: గ్రామస్తులందరూ వివాదాలకు దూరంగా ఉంటూ కలిసి మెలిసి జీవించాలని నరసరావుపేట రూరల్ సీఐ వై. భక్తవత్సలరెడ్డి తెలిపారు. రామిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెనిద్రలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి, గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో బస చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

రొంపిచర్ల: సంతగుడిపాడు గ్రామంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరసరావుపేటకు చెందిన స్కందన్ నేత్రాలయ వైద్యులు డాక్టర్ ఫణీంద్రారెడ్డి పాల్గొని వైద్యసేవలు అందించారు. 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేశారు.

చిరుమామిళ్ళలో పల్లె నిద్ర

నాదెండ్ల: చిలకలూరిపేట రూరల్ సీఐ వై.అచ్చయ్య చిరుమామిళ్ళ సచివాలయం వద్ద శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ఎ భాస్కర్, ఏఎస్సై రమేష్, నాదెండ్ల సొసైటీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పేందుకు హద్దుండాలి

టిడ్కో ఇళ్ల సెల్ఫీపై.. ఎమ్మెల్యే గోపిరెడ్డి ధ్వజం

నరసరావుపేట: టిడ్కో గృహాల వద్ద మౌలిక సదుపాయాలు టీడీపీ హయాంలోనే కల్పిస్తే..మరెందుకు లబ్ధిదారులు నివాసం ఉండట్లేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. టిడ్కో గృహాల వద్ద స్థానిక నాయకుడు డాక్టర్ అరవింద బాబు సెల్ఫీ దిగి చేసిన ఆరోపణలను ఆదివారం ఖండించారు. అబద్ధాలు చెప్పేందుకైనా టీడీపీ నాయకులకు హద్దు, బుద్ధి ఉండాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.10కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తిచేసినట్లు వివరించారు. మరో రూ.4కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణం చేసి 14 ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ నెలాఖరుకల్లా టీడీపీ నాయకులు అక్కడకు వెళ్లి చూడాలని కోరారు. అన్నీ వసతులు పూర్తి చేసి ఈ నెలాఖరుకల్లా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. గంజాయి కేసులో తెలంగాణ పోలీసులు అరెస్టు చేసిన టీడీపీ నాయకురాలిని పక్కనే పెట్టుకొని వైఎస్సార్ సీపీ ఆరోపణలు చేయటం అరవిందబాబు తగదన్నారు. పేకాట కేంద్రంపై పోలీసులు చేసిన దాడిలో టీడీపీ నాయకులే పట్టుబడ్డారని, దీనిలో అరవిందబాబు వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే.. ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.



స్థానిక మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

పరిశుభ్రతే ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష

నరసరావుపేట: పరిసరాల పరిశుభ్రతే ప్రజా ఆరోగ్యానికి శ్రీరామరక్షని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పారిశుద్ధ్య తనిఖీలో భాగంగా ఆదివారం ఉదయం ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి ద్విచక్ర వాహనంపై 20వ వార్డు రామిరెడ్డిపేటలో పర్యటించారు. పలు వీధుల్లో పర్యటించారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ రోడ్లమీద చెత్తాచెదారం వేయకూడదని తెలిపారు. శానిటరీ సిబ్బంది ప్రతిరోజూ వస్తున్నారా.. రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తున్నారా.. లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు స్వీకరిస్తూ పరిష్కారానికి.. అధికారులకు సూచనలు జారీచేశారు. మురుగు కాలువలు, డస్ట్‌బిన్ పాయింట్లు తనిఖీ చేసి వాటిని వెంటనే శుభ్రపర్చాలని కోరారు. మున్సిపల్ డీఈ ఓలేటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు ముస్లిం పెద్దల కృతజ్ఞతలు

చిలకలూరిపేట: ముస్లిం స్మశానవాటిక, ఈద్గా నిర్మాణానికి మూడు ఎకరాల భూమి ప్రకటించటం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు రంజాన్ తోఫా ఇచ్చారని ముస్లిం పెద్దలు చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఈ మేరకు.. ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో ముస్లిం పెద్దలు పట్టణంలోని గుర్రాల చావిడి సెంటర్‌లోని హుదా సొసైటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం సమావేశం నిర్వహించారు. తమకు 4శాతం రిజర్వేషన్లు కల్పించిన తండ్రి వైఎస్సార్ బాటలో తనయుడు కూడా ముస్లిం సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి విడదల రజినికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మాజీ కౌన్సిలర్ సయ్యద్ బషీర్ మేస్త్రి, అంజుమన్ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ జానీపీర్, హుదా సొసైటీ అధ్యక్షుడు మౌలానా అబ్బాస్‌ఖాన్‌న ద్వి, సయ్యద్ బడే, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, పార్టీ పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, యూసుఫ్ ఆలి, షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

పరలోక ప్రాప్తి మార్గం..ఏసు ప్రభు పునరుత్థానం

- ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు
- చర్చిల్లో భక్తుల ప్రత్యేక ప్రార్థనలు
- దైవ సందేశమిచ్చిన పాస్టర్లు

యడ్లపాడు: ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పలు గ్రామాల్లో క్రైస్తవులు తెల్లవారుజామునే పెద్దల సమాధుల ప్రార్థనలు చేశారు. చర్చీల్లో దైవజనులు ఈస్టర్ డే ప్రాముఖ్యతను వివరించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఏసు రాకను ఆహ్వానిస్తూ.. ప్రార్థనలు చేశారు. బంధుమిత్రులను ఆహ్వానించుకుని విందు భోజనాలను ఏర్పాటు చేశారు. తిమ్మాపురం లూథరన్ చర్చిలో బైబిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ గేరా ఆనంద ప్రతాప్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పర్వదినం..

శావల్యాపురం: ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బొందిలిపాలెం గ్రామంలో వియోచన ప్రార్థన మందిరంలో మత బోధకులు సీహెచ్ ఏహెజ్కేలు ఏసుక్రీస్తు మరణం అనంతరం లేచిన పర్వదినాన్ని ఈస్టర్ అని తెలిపారు. మానవుని జీవితం మరణంతో ముగింపు కాదని తదుపరి ఉన్నతమైన మంచి జీవితం ఉందని ఏసుక్రీస్తు బోధనలు వివరించారు. అలాగే వివిధ ప్రార్థన మందిరాల్లో భక్తిగీతాలు ఆలపించారు. ఈ కార్యాక్రమంలో సోమేపల్లి వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, రాక్ ప్రశాంత్, కస్తూరి, పోలా అరుణా, బత్తుల కృపమ్మ, అంబోరు రేచల్, కీర్తన, నిశాంత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్..

వినుకొండ టౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ఎఫ్రాయిమ్ ప్రార్థన మందిరంలో ఈస్టర్ ప్రార్థనలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాస్టర్ కె.నాగభూషణం వాక్యోపదేశం ఇస్తూ.. ప్రభువు ఏసు క్రీస్తు సమాధి కాబడిన మూడవ రోజున మానవుల కొరకు పునరత్థానం అయ్యారని.. ఈ రోజు సమస్త మానవాళి ఈస్టర్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాస్టర్ ఎలీషాబాబు, బ్రహ్మానందం, కృపాకర్‌రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు

ఈపూరు: ఈపూరు ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చిలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం జరిగాయి. పాస్టర్ రెవ, కేవై మరియదాసు దైవసందేశం ఇచ్చారు. ఈస్టర్ ప్రాముఖ్యతను వివరించారు. ఏసు క్రీస్తు మానవాళి పాపాన్ని హరించుటకు.. భూలోకానికి వచ్చి మరణించి తిరిగి లేచిన రోజున ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. అనంతరం భక్తులు భక్తిగీతాలు ఆలపించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఘనంగా ఈస్టర్..



ఈపూరు లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



హెబ్రోను ప్రార్థన మందిరంలో..భక్తులు

నరసరావుపేట ఈస్ట్: క్రీస్తు ఏసు పునరుత్థానాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు.చిలకలూరిపేట రోడ్డులోని పరదైసు సమాధుల తోటలో తమ పెద్దలను స్మరించుకుంటూ సమాధులను శుభ్రపరిచి ప్రార్థనలు జరిపారు. గుడ్ ఫ్రైడే రోజున సిలువ వేయబడిన క్రీస్తు ఏసు మూడవరోజు ఆదివారం తన పునరుత్థానాన్ని లోకానికి చాటుతూ, సజీవుడై తిరిగి వచ్చాడని పాస్టర్లు వివరించారు. పట్టణంలోని టౌన్ బాప్టిస్ట్ చర్చి, లూథరన్ చర్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈస్టర్ పర్వదినం..

నాదెండ్ల: తూబాడులోని పురాతన పునీత వన చిన్నప్ప చర్చిలో ఫాస్టర్ కాకుమాను మిల్కీమోర్ రాజు ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రార్థనలు నిర్వహించారు. ఏసుప్రభు సిలువ మార్గం ప్రదర్శన చేశారు. గణపవరం హెబ్రోను ప్రార్థన మందిరంలో ఫాస్టర్ యడ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు జరిపారు. ఆయా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

చెడుపై మంచి సాధించిన విజయమే ఈస్టర్

చిలకలూరిపేటటౌన్: చెడుపై మంచి సాధించిన విజయం ఈస్టర్ అని కర్ణాటక రాష్ట్రానికి చెందిన పాస్టర్ ప్యాటన్ వన్యా బెనలేన్ చెప్పారు. ఆదివారం పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఏసుక్రీస్తు సిలువ మరణం పొంది పునరుత్థానుడై రావడాన్ని ఈస్టర్ పండుగగా ఆచరిస్తారని తెలిపారు. మనుషుల పాపాల పరిహారంగా ప్రభువు సిలువ మరణం పొందారని వివరించారు. ఈ నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించే సువార్త సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

– ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: డాక్టరు బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆదివారం వేల్పూరు గ్రామం ఎస్సీ కాలనీలో రాష్ట్ర మాల మహానాడు ప్రతినిధి, ఎంపీపీ గద్దం వెంకట్రావు సారథ్యంలో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. విగ్రహ దాత ఎంపీపీ గద్దం వెంకటరావు, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు అన్నవరపు కిషోరులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, తూమాటి కబ్బారావు, స్వర్ణాల వెంకటరావు, సంద్రపాటి చలపతిరావు, జ్యోతి శ్రీను పాల్గొన్నారు.

సువర్ణ కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ప్రారంభం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సినీ నటుడు రఘుబాబు

నరసరావుపేట రూరల్: ఇక్కుర్రు సమీపంలో సువర్ణ కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సినీ నటుడు రఘుబాబు పాల్గొని, బ్రోచర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. సువర్ణ కుటీర్ సంస్థకు తన తండ్రి గిరిబాబు ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తుచేశారు. వ్యాపార రంగంలో నమ్మకమైన సంస్థగా పేరుపొందిన సువర్ణ కుటీర్ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్లాట్లు తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన నరసరావుపేట సమీపంలో గేటెడ్ కమ్యూనిటిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డీటీసీపీ అప్రూవల్, అన్ని అనుమతులతో ప్లాట్లు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఎండీ మర్రి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చేరువలో తమ సంస్థ 17వ వెంచర్‌గా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని వసతులు, సౌకర్యాలు ప్రాజెక్ట్‌లో కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కడియాల రమేష్‌బాబు, మారం ఆదినారాయణ, సింగం యోగాంజనేయశర్మ, కనుమూరి బాజి, నాతాని వెంకటేశ్వర్లు, కోమటనేని నాసరయ్య, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే.. విద్యార్థి అభ్యున్నతి

– కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



విద్యార్థినికి మెమెంటో అందిస్తున్న ప్రొఫెసర్ షణ్ముఖ్‌కుమార్, ప్రిన్సిపల్

నరసరావుపేట ఈస్ట్: ఉన్నత విద్యతోనే..అత్యున్నతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. కేఎల్ విశ్వవిద్యాలయం డిగ్రీ విద్యార్థులకు ఆదివారం కృష్ణవేణి కళాశాలలో వ్యక్తిత్వ వికాసం– ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు సృజనాత్మకత, భావవ్యక్తీకరణ అలవరుచుకోవాలని సూచించారు. సదస్సులో వర్శిటీ ప్రొఫెసర్ షణ్ముఖ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత విద్య ద్వారా విద్యార్థులు విలువలు పెంచుకోవాలన్నారు. అవే అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. కేఎల్ వర్శిటీ అందిస్తున్న మెరిట్ స్కాలర్‌షిప్‌లను వివరించారు. కృష్ణవేణి విద్యాసంస్థలోని మెరిట్ విద్యార్థులకు బహుమతులు అందించారు. వర్శిటీ అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్.ఎస్.ఆర్.మూర్తి, జోనల్‌హెడ్ శివరామకృష్ణ, నారాయణ, నాగరాజు పాల్గొన్నారు.